


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం 19 మే 2025 పేజీలు 03

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


## రాష్ట్రంలో మంచిర్యాల నియోజకవర్గాన్ని అవినీతిలో నంబర్ 1 గా మార్చిన ప్రేమ్ సాగర్ రావు,దివాకర్ రావు



**- బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి**

**మంచిర్యాల టౌన్, మే 18,సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్రంలో మంచిర్యాల నియోజకవర్గాన్ని అవినీతిలో నంబర్ 1గా మార్చింది ప్రేమ్ సాగర్ రావు,దివాకర్ రావే అని బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు.మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్ రావు,మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు మంచిర్యాల అసెంబ్లీకి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మరిచి ఒకరి పై ఒకరు ఆరోపణలు చేసుకోవడం పై ఆదివారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.గత ఎన్నికల సమయంలో మంచిర్యాల నియోజవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను,ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.( మిగితా..2లో )

## ఎమ్మెల్యే పై నిరాధార ఆరోపణలు మానుకోవాలి



**-కాంగ్రెస్ నాయకులు.**

**మంచిర్యాల టౌన్,మే 18,సూర్య మేజర్ న్యూస్ :**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు పై మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు నిరాధారమైన ఆరోపణలు మానుకోక పోతే తగిన గుణపాఠం చెపుతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఆదివారం ఎమ్మెల్యే నివాసం లో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు మంచిర్యాల నియోజకవర్గం కు చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నిరాధరమైనా ఆరోపణలు చేస్తునారన్నారు.మంచిర్యాల నియోజకవర్గం లో గతం లో ఎన్నడూ లేని విధాముగా అభివృద్ధి జరుగుతుంది అన్నారు. దివాకర్ రావు తన హయాంలో కనీసం ఆసుపత్రి అభివృద్ధి కూడా చేయలేకపోయారన్నారు. ప్రేంసాగర్ రావు సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మించడం దివాకర్ కు నచ్చడం లేదనారు. ( మిగితా...2లో )

---

## బోరుబావిని ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**- తుడుం దెబ్బ నాయకుల డిమాండ్**

**అదిలాబాద్ మే 18,సూర్య మేజర్ న్యూస్**

సాలెగూడా గ్రామ ఆదివాసిలు త్రాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఒక బోరుబావిని మంజూరు చేయడం జరిగింది. 40, పిట్లకే నీళ్లు పడ్డాయి.అయితే. వారం 15 రోజులుగా ఆదివాసీలు పెర్సపెన్ కార్యక్రమంలో బిజీ బిజీగా ఉండటం మూలంగా ఆదివాసీలు లేని సమయంలో ఫారెస్ట్ అధికారులు వచ్చి ఆదివాసీలు వేసుకున్న బోరుబావుని ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా బండలు రాళ్లు వేసి బోర్ బావిని పూర్తిగా ధ్వంసం చేసి మూసి వేయడం జరిగింది. వేసిన బోరు అది ఫారెస్ట్ ఏరియా కింద రాదు అయినా గాని ఫారెస్ట్ అధికారులు వాళ్ల వంకర బుద్ధితో ఇది అడవి ప్రాంతంగా భావించి అమాయకమైన ఆదివాసులకు నీరందకుండా కుట్రాలు పన్ని ఇలాంటి దుష్ట చర్యలకు పాల్పడుతూ, తాను చేసిందే



నిజమంటూ అమాయక ఆదివాసులను బెదిరించి వారు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. బోరు బావి రోడ్డు పక్కన ఉండడం ఆ బోరు బాబుకి పుష్కలంగా నీరు రావడంతో ఆదివాసులకు ఆనందంలో ఉన్న కొన్ని రోజులు కూడా ఆనందాన్ని ఉంచలేకపోయారు. బోరుబావిని బండరాళ్లతో కూడిపివేసి నా ఫారెస్ట్ అధికారులను వెంటనే ఉద్యోగం నుండి తొలగించి ,వారి పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ,అదేవిధంగా ఆదివాసుల కోసం ప్రత్యేకమైన బోరు బావి వేసి వారికి నల్ల నీళ్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం అని గోడం గణేష్ తెలిపినారు.ఈ కార్యక్రమంలో వేట్టి మనోజ్ తుడుందేబ్బ జిల్లా ప్రదాన కార్యదర్శి, సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ,ఆత్రం గణపతి డివిజన్ ఉపాధ్యక్షులు ,గ్రామ ప్రజలు ,ఆదివాసీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి కమిటీ ఎన్నిక

**కాసిపేట, మే 18, సూర్య మేజర్ న్యూస్**


కాసిపేట మండలంలోని ముత్యంపల్లి గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి గుడి కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం యాదవ కులస్తులు యాదవ భవనం వద్ద సమావేశం అయ్యి గుడి కమిటీని, పలు సమస్యలపై,చర్చించారు. కమిటీ గౌరవ అధ్యకుడిగా బోయిని తిరుపతి యాదవ్, అధ్యక్షుడిగా మరం లచ్చన్న యాదవ్, ఉపాధ్యక్షుడిగా వేల్పుల రవి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఏల్పుల అనిల్ కుమార్ యాదవ్, కోశాధికారిగా రేశవేణి స్వామి యాదవ్, జాయింట్ సెక్రటరీగా బోయిని హనుమంత్ యాదవ్, ప్రచార కార్యదర్శిగా మారం కుమార్ యాదవ్ లను ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ సభ్యులను కులస్తులు ఘనంగా సన్మానించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమను ఎన్నుకున్నందుకు కులస్తులకు ధన్యవాదాలు తెలుపుతూ , అందరి సహకారంతో గుడి నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల యాదవ సంఘం మండల ఉపాధ్యాక్షుడిగా ఎన్నికైన రేషవేని ఓదెలు యాదవ్ ను యాదవులు సన్మానించారు. కార్యక్రమంలో యాదవ కులస్తులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన- ఎమ్మెల్సీ

**చింతలమానేపల్లి, మే 18, సూర్య మేజర్ న్యూస్**


మండలంలోని కర్జవెల్లి గ్రామ వాస్తవ్యులు బింకరి నారాయణ పోశక్క దంపతుల ఎకైక కుమార్తె కల్యాణి-భార్గవ రాముడు వివాహానికి హాజరై



నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక ను బహూకరించారు. ఈ వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమా మహేష్ , మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**గుడిహత్నూర్ మే 18 మేజర్ సూర్య న్యూస్ :** గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భీంరావ్ కుమారుడి వివాహం ఆదిలాబాద్ పట్టణంలోని పద్మనాయక గార్డెన్లో ఘనంగా జరిగాయి. ఇట్టి వివాహానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట మాజీ ఎంపీపీలు జాధవ్ భీంరావ్, తుల శ్రీనివాస్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్ గౌడ్, మాజీ సర్పంచ్ రవి నాయక్, రమేష్ జాధవ్, ప్రతాప్, తగిరె ప్రకాష్, దిలీప్, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాగజ్నగర్, మే 18 , సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని విజేత హాస్పిటల్ లో ఆలయ ఫౌండేషన్ సహకారంతో శ్రీ మిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం వైద్య సిబ్బంది సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ని శాలువాతో సన్మానించడం జరిగింది.









# రాష్ట్రంలో మంచిర్యాల నియోజకవర్గాన్ని అవినీతిలో నంబర్ 1 గా మార్చిన ప్రేమ్ సాగర్ రావు,దివాకర్ రావు

## - బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పై భూకబ్జా,అవినీతి ఆరోపణలు చేస్తే,ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, ప్రేమ్ సాగర్ పై భూ కబ్జా, అవినీతి ఆరోపణలు చేస్తున్నారు అన్నారు.కాంగ్రెస్,బీ.ఆర్.ఎస్ పార్టీలు రెండు అవనీతి పార్టీలే,రెండు దొందు దొందే అని అన్నారు.ఈ ఇద్దరి నాయకులకు ఒకరి పై ఒకరు విమర్శించుకోవడంలో ఉన్న శ్రద్ధ నియోజవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో లేదని విమర్శించారు.గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మంచిర్యాల గోదావరి పై వంతెన,లక్ష్మి టాకీస్- రాజీవ్ నగర్ ఫ్లై ఓవర్ నిర్ణయిస్తామని నిధులు మంజూరు అయ్యాయి పాలాభిషేకాలు,ర్యాలీలు తీసి గొప్పలు చెప్పుకున్నారే, తప్ప పనులు మాత్రం ప్రారంభించ లేదు అన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తన స్వలాభం కోసం కమిషన్ల కోసం మంజూరు అయిన బ్రిడ్జి ను రద్దు చేయించి, మరొక ప్రాంతానికి తరలించారని అన్నారు.గత ప్రభుత్వంలో మంజూరు చేసిన చోటే గోదావరి పై వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు.పారిశ్రామిక కారిడార్ కి గోదావరి పై బ్రిడ్జి కావాలి అనుకుంటే మరొక వంతెన నిర్మాణం కోసం కృషి చేయాలే తప్ప మంజూరు అయినా వంతెనను అడ్డుకోవడం సరికాదన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన నెల రోజుల్లో లక్ష్మి టాకీస్ ఫ్లై ఓవర్ నిర్మాణం,ఆండాలమ్మ డంపింగ్ యార్డు తరలిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు.అదే విధంగా ఎల్లంపల్లి ముంపు బాధితులకు గెలిచిన 100 రోజుల్లో పెండింగ్ లో ఉన్న పరిహారం ఇప్పిస్తానని తీర గెలిచి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు దాని పై కనీసం స్పందించడం లేదని అన్నారు.మరొక పక్క ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల వద్ద నుండి ప్రతి బస్తాకు 2 నుండి 3 కిలోల ధాన్యం అధికంగా కాంట వేసి రైతులను దోచుకొని రైస్ మిల్లర్ల వద్ద కమీషన్లు దండుకుంటున్నారని అన్నారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ అనుచరులు బెదిరింపులకు పాల్పడుతూ భూకబ్జాలకు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలు మానుకొని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి,ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణ మూర్తి,మోటపలుకుల తిరుపతి,తుల ఆంజనేయులు,బియ్యాల సతీష్ రావు,జోగుల శ్రీదేవి,మధువరపు వెంకట రమణ రావు,అమిరిశెట్టి రాజ్ కుమార్,గడ్డం స్వామి రెడ్డి,వీరమల్ల హరి గోపాల్,మోతే సుజాత,ముదాం మల్లేష్,వంగపల్లి వెంకటేశ్వర్ రావు,గాజుల ప్రభాకర్,పచ్చ వెంకటేశ్వర్లు, బింగి ప్రవీణ్,పల్లి రాకేష్,కుర్రె చక్రి,రాకేష్ రెన్వ, బింగి సత్యనారాయణ,కొండ వెంకటేష్, కాదాసు భీమయ్య,రావణవేణి శ్రీనివాస్, గాడికొప్పుల చంద్రమౌళి,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై నిరాధార ఆరోపణలు మానుకోవాలి -కాంగ్రెస్ నాయకులు.

మొదటి పేజీ తరువాయి...

పట్టణం లో ని మార్కెట్ లో రోడ్ లు విస్తరణ , అభివృద్ధి జరుగుతుంది అన్నారు.ఎమ్మెల్యే కు ప్రజల్లో మంచి పేరు రావడం తో దివాకర్ రావు కి కంటి మీద కునుకు లేదన్నారు.మహాప్రస్థానం విషయం లో ఆరోపణలు చేయడం తగద న్నారు.గత ప్రభుత్వం లో పట్టణ ఐ బి లో ఇంటిగ్రాటెడ్ మార్కెట్ నిర్మాణం పేరు తో ప్రజాధనం వృధా చేసారన్నారు. వారి స్వలాభం కోసం అంతర్గం బ్రిడ్జ్ పట్టణం లో నిర్మించాబోయారు.ఎమ్మెల్యే భవిష్యత్ తరాలకోసం అలోచించి అభివృద్ధి చేస్తున్నారానిన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు.

# దిష్టి బొమ్మలు దహనం

**కాసిపేట, మే 18, సూర్య మేజర్ న్యూస్**

మోడీ సర్కార్ బీహార్ రాష్ట్రం దర్భంగాలో అంబేద్కర్ హాస్టల్లో దళిత విద్యార్థులను రాహుల్ గాంధీని కలవనీయకుండా కేంద్ర పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టి ఎఫ్ఆర్ఐ నమోదు చేస్తున్నందున బిజెపి ప్రభుత్వ నియంత పరిపాలనకు



నిరసనగా ఆదివారం సోమగూడెం లో నరేంద్ర మోడీ, బీహార్ ముఖ్య మంత్రి నితీష్ కుమార్ దిష్టి బొమ్మలను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు.అనంతరం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రత్నం ప్రదీప్ మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ప్రజల్లో వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేని మోడీ సర్కార్ రాహుల్ గాంధీ పర్యటనలను అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు.బీజేపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన రాహుల్ గాంధీకి దేశ ప్రజల్లో ఉన్న ఆదరణను పోగొట్టలేవని స్పష్టం చేశారు. కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ రత్నం ప్రదీప్ హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ యువజన నాయకులు, మండల యవజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వరి ధాన్యం కొనటంలో

# రేవంత్ సర్కార్ విఫలం:ఎమ్మెల్యే

**కాగజ్ నగర్ ,మే 18, సూర్య మేజర్ న్యూస్.:**

మండలంలోని సీతానగర్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి సందర్శించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొనుగోళ్లలో తీవ్ర జాప్యం వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని ,కల్లాలకు ధాన్యం తీసుకువచ్చిన 10-15 రోజులు దాటినా ఇంకా వరి లిఫ్టింగ్ చేయట్లేదని ఆరోపించారు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో యాసంగి వరి










సేకరణ టార్గెట్ 60 వేల మెట్రిక్ టన్నుల ఉంటే ఇప్పటివరకు సేకరించింది 1180 మెట్రిక్ టన్నులు మాత్రమేనని, అది టార్గెట్లో కనీసం రెండు శాతం కూడా కాదని విమర్శించారు. ఇంకో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉన్నందున యుద్ధ ప్రాతిపదికన ప్యాడీ లిఫ్టింగ్ చేయాలని డిమాండ్ చేశారు.అదనంగా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఎక్కడికక్కడ అధికారులను బాధ్యులను చేసి యుద్ధ ప్రాతిపదికన వరి కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షాన రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, భాజపా కాగజ్ నగర్ మండల అధ్యక్షులు పుల్ల అశోక్, నాయకులు కుందారపు సుమన్, గజ్జి రాకేష్, తిరుపతి, మేడి కార్తీక్, నాగేందర్ సింగ్, ఎర్గటి విలాస్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు

**కాగజ్నగర్, మే 18 , సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీలో ప్రవేశాలు పొందే విద్యార్థుల కొరకు జిల్లా స్థాయి దోస్త్ సహాయక కేంద్రాన్ని(హెల్ప్ లైన్ సెంటర్‌ను) ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి తెలిపారు.ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ ప్రవేశాల విషయంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే కళాశాలలోని సహాయక కేంద్ర సిబ్బందిని సంప్రదించి పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు విద్యార్థులు 7013607011,9440194179,మొబైల్ నెంబర్లను సంప్రదించాల్సిందిగా ఆమె సూచించారు.

## భవిష్యత్ ఆశాకిరణం ఎర్రజెండాయే - సిపిఐ జిల్లా సెక్రెటరీ

**రెబ్బెన, మే17, సూర్య మేజర్ న్యూస్:**

గోలేటిలోని కేఎల్ మహేంద్ర భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మండల నాల్గవ మహాసభ మరియు పట్టణ మహాసభ జగ్గయ్య అధ్యక్షతన ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ కొమురంభీం జిల్లా కార్యదర్శి బద్రిసత్యనారాయణ ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం సిపిఐ జిల్లా సెక్రెటరీ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పీడిత ప్రజల కోసం కార్మిక కర్షకుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం రైతుల కోసం అనేక పోరాటాలు చేస్తున్న చరిత్ర మనదని,ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఎర్రజెండా అండగా ఉండాలని, పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని, రానున్న రోజుల్లో కమ్యూనిస్టు బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పోరాటేలే మన గుర్తింపని వారు తెలిపారు జిల్లాలోని అన్ని మండలాలలో వ్యవసాయ కార్మిక ఇతర శాఖలు ఏర్పాటు చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని వారు కోరారు ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలో రెబ్బెన మండల కార్యదర్శిగా రాయల నర్సయ్య, సహాయ కార్యదర్శిగా బి జగ్గయ్య బుధాజీని కోశాధికారిగా నారాయణ అలాగే భారత కమ్యూనిస్టు పార్టీ గోలేటి పట్టణ కార్యదర్శిగా మారం శ్రీనివాస్,సహాయ కార్యదర్శిగా దుర్గం సాయి అల్లాడి కోటి కోశాధికారిగా అశోక్ ఎన్నుకోవడం జరిగిందనీ మహాసభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమారం తిరుపతి, బోగే ఉపేందర్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కిరణ్ బాబు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనీ మహా సభను విజయవంతం చేశారని తెలిపారు.

## కొరటికల్ 'పైప్ లైన్కు మరమ్మతులు చేయించండి'

**మామడ,సూర్య.మేజర్ న్యూస్.**

మామడ మండలం కొరటికల్ సరస్వతీ కెనాల్ రహదారి పక్కనే ఉన్న పైపులైన్ పగిలి లీకేజీ కావడంతో నీళ్లు వృథాగా పోతున్నాయి. పంటచేనులకు నీరు వెళ్లడం లేదని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పైప్ లైను మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.



## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

**బెల్లంపల్లి, మే 18, సూర్య మేజర్ న్యూస్:**


బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతంగా నిర్వహించడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 2020 సంవత్సరం రోజున ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఈరోజు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 327వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరోజు ఇప్పలపల్లి ద్రితి శార్వాని పుట్టినరోజు సందర్భంగా వారి అమ్మ-నాన్న ప్రేమ్ చందర్-భార్గవి శ్రీ శార్వాని కూచిపూడి నృత్యాలయం సీసీసీ నస్పూర్ వారి పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 327వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య,దోమల సాయి శృతి, ఎండి యూసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, కేశబోయిన శ్రీనివాస్, చింతకుంట్ల రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జెకె పేపర్ మిల్లుపై మంత్రికి , ఎమ్మెల్యే ఫిర్యాదు.

**కాగజ్నగర్ ,మే 18, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ (జే .కే.) పేపర్ మిల్లు నుండి వెలువడే విషవాయువులు, మిల్లులోని కార్మికులకు, పట్టణ ప్రజలను తీవ్రమైన అనారోగ్యానికి గురిచేస్తున్నాయి అని మొన్న 15 వ తేదీన క్లోరిన్ గ్యాస్ లీక్ అయి సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసే జుమ్మడి రాజు అనే కార్మికుడు 16 వ తేదీ నాడు మరణించడం జరిగింది. కానీ మిల్లు యాజమాన్యం ఆ కార్మికుడు క్లోరిన్ గ్యాస్ పీల్చుకోవడం వల్ల చనిపోలేదని గుండెపోటుతో చనిపోయాడని, అబద్ధాలు ఆడుతూ చనిపోయిన కార్మికుడి కుటుంబ సభ్యులతో


Dr. PALVAI HARISH BABU
MS (Ortho) DNB (Ortho)
MLA, Sirpur - 001
TELANGANA LEGISLATIVE ASSEMBLY
Mobile : 9502781218
Email : harishpalvai@gmail.com

మాట్లాడి వాళ్లకు నాలుగు లక్షల రూపాయలు, వారి కుటుంబంలో ఒకరికి పర్మనెంట్ ఉద్యోగము, నివాసానికి ఒక క్వార్టర్ కేటాయిస్తామని వారిని బుజ్జగించి మృతదేహానికి అర్ధరాత్రి దహన సంస్కారాలు జరిపించారు. మిల్లు నుండి విడుదలయ్యే విష వాయువుల వల్ల కార్మికులు,పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇట్టి విషయమై గతంలో కాలుష్య నివారణ మండలికి ఫిర్యాదు చేసినా కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రికి ఆదివారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

### ప్రభుత్వ కబ్జా భూముల

## స్వాధీనం సాధ్యమేనా...?


**- అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములు**

**- పట్టించుకోని అధికారులు**

**- అధికారులు తీరు పై ప్రజల అసహనం**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం జిల్లాల విభజన జరుగడంతో పట్టా భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి.మంచిర్యాల జిల్లా ఏర్పాటుతో జిల్లా కేంద్రం పారిశ్రామిక ప్రాంతానికి చేరువలో ఉండడంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి.నస్పూర్ ప్రాంతంలోని పలు 42,64,72 సర్వే నంబర్లలలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురువతున్నాయి.కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారలు ఉదాసీన వైఖరి అవలంభించుండడంతో కబ్జా రాయుళ్ళు ప్రభుత్వ భూములను



యదేచ్ఛగా కబ్జాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.నిరుపేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుంటే స్పందించే రెవెన్యూ అధికారు నస్పూర్ మండలంలోని పలు ప్రభుత్వ భూములు కబ్జాలు చేయడమే కాకుండా నిర్మాణాలను సైతం చేస్తున్నారని,ఇట్టి నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు అటూ వైపు కన్నెత్తి సైతం చూడడం లేదని,దీని వెనుక మామూళ్ళ బాగోతమే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారలు స్పందించి అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు భావిస్తున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ వంశీ కృష్ణ కు క్షమాపణ చెప్పాలి




**బెల్లంపల్లి, మే 18, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఎంపీ గడ్డం వంశీకృష్ణకు క్షమాపణ చెప్పాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పేరును ఫ్లెక్సీల్లో చేర్చకుండా అవమానపరిచారన్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వంశీకృష్ణ పేరును చేర్చకుండా అవమాన పరచడం అమానుషమన్నారు. ఇందుకు గడ్డం వంశీకృష్ణ కు మంత్రి శ్రీధర్ బాబు క్షమాపణ చెప్పాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా మాల మహానాడు ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని రాజనర్సు, నియోజకవర్గ అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు లింగాల అమృత, నాయకులు కాదాసి ప్రకాష్, కంది రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 21- 22 న మంచిర్యాల లో సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

### - కలవేన శంకర్ సిపిఐ. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**శ్రీరాంపూర్,18మే,సూర్య మేజర్ న్యూస్ :**

శ్రీరాంపూర్ శాఖ కార్యదర్శి,సహాయ కార్యదర్శి కోశాధికారుల ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేనశంకర్ పాల్గొని మాట్లాడుతూ జూన్ 21 22వ తేదీలలో మంచిర్యాలలో సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ తప్ప మరెవరు న్యాయం చేయలేదని కమ్యూనిస్టు పార్టీ పుట్టి 100 సంవత్సరాల చరిత్రలో పేద ప్రజలకు అండగా నిలబడి




కార్మిక వర్గానికి అండగా నిలబడిందని తెలిపారు.సిపిఐ. జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు (ఎఫ్ఎస్సి) వెంటనే ప్రజలకు ఇవ్వాలని అధికారులను కోరారు. నూతన పెన్షన్లు అర్హులకు ఇవ్వాలని జిల్లా అధికారిని డిమాండ్ చేశారు.సింగరేణి ప్రాంతంలో నివసిస్తున్న వారికి ప్రజల కోరిక మేరకు పట్టాలు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు,శ్రీరాంపూర్ శాఖ కార్యదర్శి పూజారి రామన్న,సహాయ కార్యదర్శి కొత్తపల్లి మహేష్,మాజీ-ఎంపిటీసీ. లింగమూర్తి, లచ్చన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కీర్తిరత్న,శ్రీ గౌతమేశ్వర పురస్కారాలు అందుకున్న ప్రముఖ పద్యకవి డా బి. వెంకట్

**నిర్మల్ మే 18, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్‌కు చెందిన సంస్కృతభాషా ప్రచార సమితి ఆదిలాబాదు నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ పద్యకవి డా బి.వెంకట్ జాతీయ కీర్తిరత్న,శ్రీ గౌతమేశ్వర విశిష్ఠ సాహితీ పురస్కారాలను మంథనిలో అందుకున్నారు.పెద్దపల్లిజిల్లా,మంథనిలోని జానకీరామ కళ్యాణ మందిరములో శ్రీ ఆర్యాణి సకల కళావేదిక, అంతర్జాతీయ ధృవీకరణ పొందిన శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ 5 వ వార్షికోత్సవాల సందర్భంగా శ్రీ గౌతమేశ్వర సాహితీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా దూడపాక శ్రీధర్, భవాని సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా వైరాగ్యం ప్రభాకర్, ప్రముఖ కవులు పొర్ల వేణుగోపాల్ రావు,శ్రీధరాచార్యుల చేతులమీదుగా వెంకట్ జాతీయ కీర్తరత్న పురస్కారముతోపాటు శ్రీ గౌతమేశ్వర విశిష్ఠ సాహితీ పురస్కారమును అందుకున్నారు.వెంకట్ చేస్తున ఆధ్యాత్మిక, సాహిత్య సాంస్కృతిక సామాజిక విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం ములను అందజేశారు.1994 నుండి 5 వేలకు పైగా సభా కార్యక్రమాలును నిర్వహించినందుకుగాను,తెలుగు,సంస్కృతము భాషలపై 18 లక్షలమంది బాలబాలికలకు ఉచిత శిక్షణ ఇచ్చినందుకు గుర్తింపుగా ఈ పురస్కారములను అందజేశారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి 50 మందికి పైగా కవులు, కవయిత్రులు, తదితరులు పాల్గొన్నారు.




## భవిష్యత్ ఆశాకిరణం ఎర్రజెండాయే

### - సిపిఐ జిల్లా సెక్రెటరీ

**రెబ్బెన, మే17, సూర్య మేజర్ న్యూస్:**

గోలేటిలోని కేఎల్ మహేంద్ర భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మండల నాల్గవ మహాసభ మరియు పట్టణ మహాసభ జగ్గయ్య అధ్యక్షతన ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ కొమురంభీం జిల్లా కార్యదర్శి బద్రిసత్యనారాయణ ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం సిపిఐ జిల్లా సెక్రెటరీ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పీడిత ప్రజల కోసం కార్మిక కర్షకుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం రైతుల కోసం అనేక పోరాటాలు చేస్తున్న చరిత్ర మనదని,ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఎర్రజెండా అండగా ఉండాలని, పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని, రానున్న రోజుల్లో కమ్యూనిస్టు బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పోరాటేలే మన గుర్తింపని వారు తెలిపారు జిల్లాలోని అన్ని మండలాలలో వ్యవసాయ కార్మిక ఇతర శాఖలు ఏర్పాటు చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని వారు కోరారు ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలో రెబ్బెన మండల కార్యదర్శిగా రాయల నర్సయ్య, సహాయ కార్యదర్శిగా బి జగ్గయ్య బుధాజీని కోశాధికారిగా నారాయణ అలాగే భారత కమ్యూనిస్టు పార్టీ గోలేటి పట్టణ కార్యదర్శిగా మారం శ్రీనివాస్,సహాయ కార్యదర్శిగా దుర్గం సాయి అల్లాడి కోటి కోశాధికారిగా అశోక్ ఎన్నుకోవడం జరిగిందనీ మహాసభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమారం తిరుపతి, బోగే ఉపేందర్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కిరణ్ బాబు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనీ మహా సభను విజయవంతం చేశారని తెలిపారు.

## ఆటో బోల్తా, ఇద్దరి పరిస్థితి విషమం

**కాగజ్నగర్ , మే 18, సూర్య మేజర్ న్యూస్:**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ సమీపంలోని పెద్దవాగు మలుపు వద్ద ఆటో అదుపుతప్పి ఆదివారం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఆటోలో కాగజ్ నగర్ వైపు ఆటోలో వెళ్తుండగా అదుపుతప్పి బోల్తాపడింది. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డిగ్రీ కళాశాలలో దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు

**కాగజ్నగర్, మే 18 , సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీలో ప్రవేశాలు పొందే విద్యార్థుల కొరకు జిల్లా స్థాయి దోస్త్ సహాయక కేంద్రాన్ని(హెల్ప్ లైన్ సెంటర్‌ను) ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి తెలిపారు.ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ ప్రవేశాల విషయంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే కళాశాలలోని సహాయక కేంద్ర సిబ్బందిని సంప్రదించి పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు విద్యార్థులు 7013607011,9440194179,మొబైల్ నెంబర్లను సంప్రదించాల్సిందిగా ఆమె సూచించారు.